క్లుప్తంగా

పేదలకు వరం.. సీఎంఆర్‌ఎఫ్


ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్‌: పేదలకు వరం.. సీఎంఆర్‌ఎఫ్ అని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మనూరు మండలం ఎల్గొయికి చెందిన వైజ్యనాథ్‌రావుకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.2.50లక్షలు విలువ చేసే ఎల్‌ఓసీని శనివారం బాధితుడి కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు కర్ర రమేష్ చౌహాన్ పాల్గొన్నారు. ఖేడ్ మండలంలోని పోతన్‌పల్లి(ఎం)కు చెందిన వార్డు సభ్యులు హన్మంత్, సంజీవులు, కిష్టయ్య తదితరులు ఖేడ్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎంబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ రోషన్‌రెడ్డి, సర్పంచ్ స్వరూప, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు నర్సింహులు పాల్గొన్నారు.

బ్యాగులు పంపిణీ



హత్నూర (సంగారెడ్డి): భారత్ బయోటెక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హత్నూర మండలంలోని మాధుర ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టేషనరీతో పాటు బ్యాగులను శనివారం ఆ సంస్థ చైర్మన్ హేమ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ హేమ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయం చేయాలన్న సంకల్పంతో ప్రతి సంవత్సరం కొన్ని పాఠశాలలను ఎంచుకొని బ్యాగులు స్టేషనరీ అందజేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యుడు ఉపేంద్ర, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్లికార్జున్‌రెడ్డి


మల్లికార్జున్‌రెడ్డి

జహీరాబాద్ టౌన్: కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొగుడంపల్లి మండలం ధనసిరి గ్రామానికి చెందిన మల్లికార్జున్‌రెడ్డి నియమితులైయ్యారు. ఈ మేరకు టీపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

విద్యారంగ సమస్యలపై పోరాడుతాం

కొండాపూర్(సంగారెడ్డి): విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో పోరాడుతామని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి అన్నారు. ఈ మేరకు సంగారెడ్డిలో సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో సంగారెడ్డిలో నిర్వహించనున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి రమేష్, సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల అధినేత సాలోమాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్‌పాస్‌ల పంపిణీ


విద్యార్థులతో రత్నం, ఉపాధ్యాయులు

జిన్నారం(పటాన్‌చెరు): మాజీ జెడ్పీటీసీ బాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 600మంది విద్యార్థులకు శనివారం స్థానిక బీఆర్‌ఎస్ నేత రత్నం తన సొంత ఖర్చులతో ఉచితంగా బస్‌పాసులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మంగీలాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాలనీలలో రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ పుష్పనగేష్ తెలిపారు. డివిజన్ పరిధిలోని శ్రీసాయినగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంల వినూత్న నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న ఏఎన్‌ఎంలు

కొండాపూర్(సంగారెడ్డి): ఏఎన్‌ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ శనివారం సంగారెడ్డిలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయం వద్ద ఏఎన్‌ఎంలు చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి, నాయకురాలు సంగీత, మాధవి, సంపూర్ణ, శ్యామల, కళ్యాణి, జయ, రాధా, సరళ, మానెమ్మ, జానకి, స్వరూప పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పునాదికి ఆయుధం ఓటు

• డీఎస్పీ వెంకటరెడ్డి • ఓటరు చైతన్య ర్యాలీలతో అవగాహన


నారాయణఖేడ్: ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎస్పీ వెంకట్‌రెడ్డి

నారాయణఖేడ్‌: ప్రజాస్వామ్య పునాదికి ఓటు అయుధమని డీఎస్పీ వెంకట్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్‌లో 'ఐవోట్ ఫర్‌ష్యూర్' పేరిట శనివారం ఓటరు చైతన్య 5కే ర్యాలీని నిర్వహించారు. నారాయణఖేడ్ జంట గ్రామమైన మంగల్‌పేట్‌లో డీఎస్పీ వెంకట్‌రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మంగల్‌పేట్, సేవాలాల్‌చౌక్, బసవేశ్వర చౌక్, రాజీవ్‌చౌక్, అప్పారావు షెట్కార్ చౌక్, పొట్టి శ్రీరాములు చౌక్‌ల మీదుగా తహసీల్ కార్యాలయమ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐ విద్యాచరణ్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కళింగ కృష్ణకుమార్, అధికారులు పాల్గొన్నారు.

ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి దేవుజ అన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ రామచంద్రాపురం పట్టణంలోని గాంధీ విగ్రహం నుంచి పటాన్‌చెరు మైత్రి గ్రౌండ్ వరకు 5కే రన్ నిర్వహించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో రామచంద్రపురం ఎఫ్‌ఎసీ తహశీల్దార్ విశ్వేశ్వర్, అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో..

సదాశివపేట(సంగారెడ్డి): 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేయించుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్, రెవెన్యూ, విద్యాశాఖ అధ్వర్యంలో 5కే రన్ ర్యాలీ నిర్వహించారు. రన్‌లో పాల్గొని మొదటి స్థానంలో వచ్చిన వారితో పాటు 18 ఏళ్లు నిండిన యువతకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, ఎంఈఓ దండు అంజయ్య, ఆర్‌ఐలు గణేష్, గంగాధర్, మున్సిపల్ ఆర్‌ఐ వెంకట్రావు, మెనేజర్ ఉమేష్‌సింగ్, పీఈటీ నెహ్రూనాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

జోగిపేటలో..

వట్‌పల్లి(అందోల్): నేను తప్పక ఓటు వేస్తాను అనే నినాదంతో శనివారం జోగిపేట ఆర్డీఓ కార్యాలయం నుంచి 5కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జోగిపేట ఆర్డీఓ పాండు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఆర్డీవో కార్యాలయం నుంచి ప్రారంభించిన రన్ అన్నాసాగర్ గ్రామం వరకు కొనసాగింది. 5కే రన్‌లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కమిషనర్ తిరుపతి, వైస్‌చైర్మన్ ప్రవీణ్, ఉప తహసీల్దార్ మధుకర్‌రెడ్డి,జోగిపేట సీఐ నాగరాజు, ఎంఈఓ కృష్ణ పాల్గొన్నారు.



రామచంద్రాపురం: 5కే రన్‌ను ప్రారంభిస్తున్న ఎన్నికల అధికారి దేవుజ

ఝరాసంగం మండల కేంద్రంలో..

ఝరాసంగం(జహీరాబాద్): ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీఓ సుజాత ఆధ్వర్యంలో ఝరాసంగం మండల కేంద్రంలో ఐ ఓట్ ఫర్ ష్యూర్ నినాదంతో అధికారులు విద్యార్థులతో కలిసి 5కే నిర్వహించారు. అనంతరం విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ఓటుహక్కు ప్రాధాన్యత వివరిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


కోహీర్: పీచేర్యాగడిలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఎల్‌ఓలు, ప్రజాప్రతినిధులు

బీఎల్‌ఓల అధ్వర్యంలో..

కోహీర్(జహీరాబాద్): మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం బీఎల్‌ఓల అధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ప్లకార్డులు పట్టుకొని గ్రామాల ప్రధాన వీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


సదాశివపేట పట్టణంలో..


ఝరాసంగం: మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

– ఎమ్మెల్యే మాణిక్‌రావు


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మొగుడంపల్లి మండలంలోని గోటిగార్ పల్లి గ్రామంలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, మురికి కాలువల పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూలేని విధంగా గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ట్రాక్టర్లు ఇవ్వడంతో పాటు రైతువేదికలు, ప్రకృతి వనాలను ఏర్పాటు చేసిందని వివరించారు. ఆత్మచైర్మన్ పెంటారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం

- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): ప్రభుత్వాస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం అందుతుందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని శివానగర్, నల్తూర్, ఖాజీపల్లి గ్రామాలతో పాటు బొల్లారం మున్సిపల్ పరిధిలో రూ.1.40కోట్లతో చేపట్టనున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపనలతో పాటు ఖాజీపల్లి గ్రామంలో నిర్మించిన పశువైద్యశాల భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సబ్‌సెంటర్‌కు రూ.20లక్షల నిధులను కేటాయించామని, పనులు శరవేగంగా పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి, కమిషనర్ సంగారెడ్డి, నాయకులు చంద్రారెడ్డి, హన్మంత్‌రెడ్డి, బాల్‌రెడ్డి, వెంకటేశంగౌడ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రైతన్నకు అండగా నిలిచిన ఎమ్మెల్యే ..

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మండలం పరిధిలోని సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన రైతులు బిక్షపతి, రాజులకు సంబంధించిన ఐదు బర్రెలు ఇటీవల గ్రామ పరిధిలోని ఆసానికుంటలో కలుషిత జలాలు తాగి మృత్యువాత పడ్డాయి. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఘటనకు కారకులైన పరిశ్రమ యజమానులతో చర్చించి ఇద్దరు రైతులకు రూ.2.50లక్షల నష్టపరిహారాన్ని అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రాజు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మాణిక్‌రెడ్డి సేవలు మరువలేనివి

– జెడ్పీ చైర్మన్ మంజుశ్రీ


మాణిక్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ

వట్‌పల్లి(అందోల్): దివంగత మాజీ ఎంపీ మాణిక్‌రెడ్డి సేవలు మరువలేనివని జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ అన్నారు. శనివారం అందోల్ మండల పరిధిలోని డాకూర్, జోగిపేటలో మాణిక్‌రెడ్డి 5వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మాణిక్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారని గుర్తు చేశారు. మాణిక్‌రెడ్డి ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య, డీసీసీబీ మాజీ వైస్‌చైర్మన్ జైపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ ప్రవీణ్, మాజీ జెడ్పీటీసీ అర్జునయ్య, మాజీ ఎంపీపీ రామాగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగభూషణం, డాకూర్ మాజీ సర్పంచ్ శంకరయ్య, నాదులాపూర్ సర్పంచ్ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు సార శ్రీధర్, బీఆర్‌ఎస్ నాయకులు వెంకటేశం పాల్గొన్నారు.

అధికారుల తీరుపై ఎంపీపీ మండిపాటు

- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం


మాట్లాడుతున్న ఎంపీపీ ప్రియాంకరెడ్డి

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా జరిగింది. ఎంపీపీ ప్రియాంకరెడ్డి అధ్యక్షతన శనివారం ఎంపీపీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు అంతంతమాత్రంగానే హాజరయ్యారు. మండలంలో మొత్తం 22మంది సర్పంచ్‌లు ఉండగా సమావేశానికి 9 మంది మాత్రమే హాజరవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. సభ్యులు లేవనెత్తిన సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించడం లేదని ఎంపీపీ మండిపడ్డారు. ప్రతి సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు లేవనెత్తిన సమస్యలను పరిష్కరిస్తామని హామీనిస్తున్నారనే తప్ప పరిష్కరించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ తహేరాబేగం, ఎంపీడీఓ మహేష్, సీనియర్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల సందర్శన

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలను శనివారం ఎంపీడీఓ చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల్లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామాల్లో పర్యటిస్తూ డంప్‌యార్డు, శ్మశానవాటికల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

లక్ష్యానికి చేరువలో హరితహారం

రాయికోడ్(అందోల్): మండలంలో ఆయా గ్రామాల్లో హరితహారంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం లక్ష్యానికి చేరువలో ఉందని ఈజీఎస్ ఏపీఓ రమేష్, ఈసీ విష్ణువర్ధన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో 2.25 లక్షల మొక్కలు నాటాల్సి ఉండగా 2.5 లక్షల మొక్కలు నాటడం పూర్తయిందన్నారు. గ్రామాల్లో గుంతలు తీయడం, మొక్కలు నాటడం పనులు కొనసాగుతున్నాయని వివరించారు. లక్ష్యానికి అదనంగా ఒక్కో గ్రామ పంచాయతీలో మరో 750 మొక్కల చొప్పున నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.

గొల్ల, కురుమల అభ్యున్నతికి చేయూత

హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్


గొర్రెలను పంపిణీ చేస్తున్న చింతా ప్రభాకర్

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): గొల్ల, కురుమల అభ్యున్నతికి ప్రభుత్వం చేయూత అందిస్తోందని హ్యాండూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామస్తులకు మంజూరైన 12 యూనిట్ల గొర్రెలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గొల్ల, కురుమలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు గొర్రెల పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నాయని వివరించారు. గొల్ల, కురుమలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు లక్ష్మారెడ్డి, రాములు, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, ఉపసర్పంచ్ శంకర్, నాయకులు నరేష్‌గౌడ్, పెద్దగొల్ల నాగేష్, బాబూజీ, సుధీర్‌రెడ్డి, అంజన్న, నాగేష్ రాజు, రాములు, కిష్టయ్య, సత్యనారాయణ, మల్లేశం, రాజు, సుధాకర్ పాల్గొన్నారు

పరిమళించిన మానవత్వం

కార్మికుడి కూతురి వైద్యానికి తోటి కార్మికుల ఆపన్నహస్తం


బాధిత కార్మికుడికి చెక్కును అందజేస్తున్న కార్మికులు, నాయకులు

పటాన్‌చెరు టౌన్: 'స్నేహానికి కన్న మిన్న.. లోకాన లేదురా.. అనే ఓ కవి రాసిన గీతానికి సరైన అర్థం చెబుతూ ఆపదలో ఉన్న కార్మికుడి కుటుంబానికి తోటి కార్మికులు మేమున్నామంటూ తోడుగా నిలబడి అపన్నహస్తం అందించారు. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని రుద్రారం శివారులో ఉన్న తోషిబా పరిశ్రమ యూనిట్ 11లో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు కాప చిరంజీవి కూతురు జోసెలిన్ జాయ్(8) కొంతకాలంగా తలసేమియా వ్యాధితో బాధ పడుతుండటంతో నల్లగండ్లలోని ఓ ప్రవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. దీంతో డాక్టర్లు వైద్యఖర్చులు చాలావరకు అవుతాయని చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి తోషిబా యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కార్మికులంతా మేమున్నామంటూ ముందుకు వచ్చి రూ.7,02,374 లక్షలను పోగు చేశారు. పరిశ్రమలో సీఐటీయూ యూనియన్ అధ్యక్షుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, జనరల్ సెక్రటరీ అనంతరావు, యూనియన్ నాయకుల సమక్షంలో సంబంధిత చెక్కును శనివారం బాధిత కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు. అనంతరం బాధిత కార్మికుడు చిరంజీవి మాట్లాడుతూ మా కూతురు ఆపరేషన్ కోసం తోటి కార్మిక మిత్రులు ముందుకు వచ్చి సహాయం అందించిన కార్మిక సంఘం నాయకులకు, కార్మికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో చీఫ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, తిరుపతి, శ్రీనివాసరెడ్డి, శ్రీధర్, సత్యనారాయణ, శ్రీనివాస్, కృష్ణయ్య, శ్రీనివాసరెడ్డి, తోషిబా యూనిట్లకు చెందిన యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మానవతా దినోత్సవం

కొండాపూర్(సంగారెడ్డి): సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్స్, అర్థశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ మానవతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రపంచ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్న వారి నిస్వార్థ కృషిని గౌరవించడం మనందరి భాద్యత అని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకటేశం, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సిద్దులు, డాక్టర్ పద్మజ, శివదీప్తి ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

కడ్పల్‌లో భవిత కేంద్రం ప్రారంభం

కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్ మండలంలోని కడ్పల్ ఎంపీపీఎస్‌లో శనివారం జెడ్పీటీసీ రాఘవరెడ్డి భవిత కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరేందుకు భవిత కేంద్రం దోహదపడుతుందని పెర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శంకర్, సర్పంచ్ సంజీవరెడ్డి, హెచ్‌ఎం యశ్వంత్, నాయకులు రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు జెడ్పీటీసీ నర్సింహారెడ్డి చేయూత

కల్హేర్(నారాయణఖేడ్): విద్యార్థుల పట్ల కల్హేర్ జెడ్పీటీసీ నర్సింహారెడ్డి పెద్ద మనస్సు చాటుకున్నారు. నిజాంపేట మండలంలోని బాచేపల్లి, చుట్టుపక్క గ్రామాలకు చెందిన దాదాపు 200 మంది విద్యార్థులు ఉన్నత చదువు కోసం నారాయణఖేడ్ వెళ్తారు. విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొకుండా బస్‌పాసులు ఇప్పించేందుకు జెడ్పీటీసీ నర్సింహారెడ్డి తన సొంత డబ్బులు అందజేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు బాచేపల్లిలో నారాయణఖేడ్ ఆర్టీసీ డీఎం మల్లేశయ్యకు రూ.10 వేల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు దుర్గారెడ్డి, సీఏసీఎస్ చైర్మన్ పట్లోళ్ల సంగారెడ్డి, ఆర్టీసీ మార్కెటింగ్ ఇన్‌చార్జి పాండు, సిబ్బంది కిషన్ పాల్గొన్నారు.

అసమ్మతి నేతలంతా కోవర్టులే

– మాజీ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ నారాయణ

వట్‌పల్లి(అందోల్): బీఆర్‌ఎస్ అసమ్మతి నేతలంతా మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహా కోవర్టులేనని మాజీ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ నారాయణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం సంక్షేమం, బగుడు బలహీన వర్గాల కోసం కృషి చేస్తుంటే కొందరు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ కోవర్టులుగా మారి బీఆర్‌ఎస్‌లో చీలికలు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్ తమను పట్టించుకోవడంలేదని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలయ్య, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్, సర్పంచ్ లింగన్న, ఎంపీటీసీ కృష్ణగౌడ్ నాయకులు వెంకటేశం, శ్రీనివాస్‌యాదవ్, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

నారాయణఖేడ్‌: ఖేడ్‌లోని నెహ్రూనగర్‌కు చెందిన నయీం కుమారుడికి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం మున్సిపల్ చైర్మన్ రుబీనా నజీబ్ రూ.10వేల ఆర్థిక సహాయంగా అందజేశారు. నయీం కుమారుడు వారం క్రితం పొరపాటున యాసిడ్ తాగడంతో చికిత్స కోసం హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స కొనసాగుతోంది. విషయం తెలుసుకున్న రుబీనానజీబ్ శనివారం నయీం ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. విషయాన్ని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చికిత్స కోసం సీఎంఆర్‌ఎఫ్, మైనార్టీ బంధు పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

జిల్లావ్యాప్తంగా ప్రపంచ ఫొటో, వీడియోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాకురే మండే డాగ్యురే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల ర్యాలీలు నిర్వహించి ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.


పటాన్‌చెరు: ఫొటోగ్రాఫర్లతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


జహీరాబాద్ టౌన్: నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఫొటో, వీడియోగ్రాఫర్లు


సదాశివపేట పట్టణంలో..


జిన్నారంలో..


వట్‌పల్లి: పండ్లు పంపిణీ చేస్తున్న ఫొటో, వీడియోగ్రాఫర్లు


ఝరాసంగం: ఎగ్జామ్ ప్యాడ్‌లను అందజేస్తున్న యూనియన్ సభ్యులు